TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారాన్ని, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 8480617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 56 గురువారం, మార్చి 19, 2026 , పేజీలు - 08 వెల : 4/-

## రేవంత్ గుడ్ న్యూస్ 'కల్యాణ లక్ష్మి' సాయం పెంపు,

# రూ.2,016 పెన్షన్ ఇక నుంచి..

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం పండుగ వేళ గుడ్ న్యూస్ చెబుతోంది. 2026-27 వార్షిక బడ్జెట్ ను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఈ సారి బడ్జెట్ లో పెండింగ్ హామీల అమలు దిశగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా పెన్షన్ పెంపు ఒకే సారి కాకుండా దశల వారీగా పెంచేందుకు నిర్ణయించారు. దీంతో పాటుగా కల్యాణ లక్ష్మీ/ షాదీ ముబాకర్ మొత్తాన్ని పెంచనున్నారు. సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే.. మౌలిక వసతుల కల్పన దిశగా బడ్జెట్ కేటాయింపులు ఉండే అవకాశం కనిపిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రతిపాదనల పైన తుది కసరత్తు చేస్తోంది. ఈ సారి బడ్జెట్ ప్రతిపాదనల్లో వ్యసాయం, సంక్షేమ రంగాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేయనుంది. రైతు భరోసా, సన్నాలకు రూ.500 చొప్పున బోనస్, రైతు బీమా, ఆయిల్‌పామ్ సాగు వంటి పథకాలకు నిధులు కేటాయించనుంది. యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలకు ప్రాధాన్యత దక్కనుంది.



కాగా.. పెండింగ్ లో ఉన్న ఎన్నికల హామల అమలు దిశగానూ బడ్జెట్ లో కేటాయింపు లు ఉంటాయని తెలుస్తోంది. అందులో భాగంగా కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ పథకం కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఈసారి పెంచే ఆలోచన చేస్తున్నారు. ఈ మేరకు ప్రస్తుతం రూ.1,00,116 అందిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సాయానికి మరో రూ.50 వేలు పెంచి రూ.1,50,116 చొప్పున అందించే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయనున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా చేయూత పింఛన్లను కూడా పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. పెన్షన్లు పెంచుతామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.2,016 చొప్పున పింఛను అందిస్తోంది. 500 పెంచి, రూ.2,516 చొప్పున ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కాలేజీ విద్యార్థినులకు ఈ-స్కూటీలను అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈసారి బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. దీని కింద రూ.1600 కోట్లు కేటాయింపు లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## యుద్ధం వేళ.. మోదీ మంత్రివర్గం

# సంచలన నిర్ణయాలు



న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. రెండు వారాలుగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణులు దాడులకు పాల్పడుతూనే ఉన్నాయి. అలాగే లెబనాన్ రాజధాని బీరుట్ పైనా ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. మరోవైపు ఇజ్రా యెల్ తో పాటు అమెరికా సైనిక స్థావరాలే టార్గెట్ గా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ సమావేశం అయింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం అయింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ మేరకు రూ.33,660 కోట్లతో 'భారత్ ఆద్యోగిక్ వికాస్ యోజన' పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వివరించారు. భారత్ ను స్వయం సమృద్ధిగా మార్చడమే ఈ పథకం లక్ష్యమని అన్నారు. దాంతోపాటు 100 పెద్ద పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఇక భారత్ లో తయారైన వస్తువులను ప్రపంచవ్యాప్తంగా విక్రయించడమే వైష్ణవ్ తెలిపారు.

## కేసీఆర్ కు జీతం కట్ పై నిర్ణయం



హైదరాబాద్ :అసెంబీ సమావేశాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ 1 కోటి 6 లక్షల 56 వేల 674 రూపాయలు జీతభ త్యాలు పొందారని అన్నారు. విధ ంలకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకో వడ ంపై ఒక నిర్ణయం తీసు కోవాలని సూచి ంచారు. ఇప్పటికైనా కేసీఆర్ సభకు రా వాలని, వస్తారని ఆశిసు ్తన్నానని తెలి పారు."అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వస్తారని అనుకున్నాం. కొత్త గవర్నర్ కు శుభాకాంక్షలు చెబుతారని భావించాం. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా... కొందరిలో రాచరిక పోకడలు మాత్రం పోలేదు. కానీ ఇప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎన్నుకుంటున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు."కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. ప్రజలే తప్పు చేశారని అనుకుంటున్నారు. నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి ప్రదర్శించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా ప్రవర్తిస్తున్నారు" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు."తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిభింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ను ఆవిష్కరిస్తూ... చరిత్రాత్మకం.

# మూసీ ప్రక్షాళనకు కాదు..

## లక్షన్నర కోట్ల దోపిడీకే మేం వ్యతిరేకం

### : కేటీఆర్

హైదరాబాద్ :మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఇవాళ అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.

## ఈడీ దాడులు జరుగుతుంటే అడ్డుకుంటారా..

# మమతా బెనర్జీపై సుప్రీం కోర్టు ఆగ్రహం



పశ్చిమ బెంగాల్:పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై భారత సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకవైపు ఈడీ దాడులు జరుగుతుంటే, అక్కడికి దూసుకెళ్లి, దాడుల్ని అడ్డుకుంటారా అంటూ మండిపడింది. ఐప్యాక్ ఆఫీసు, ఆ సంస్థ చీఫ్ ఇంటిపై ఈడీ దాడుల సందర్భంగా మమతా బెనర్జీ అడ్డ తగిలిన సంగతి తెలిసిందే. దీనిపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు తాజాగా స్పందించింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా ఆధ్వర్యంలోని బెంచ్ కీలక ఆగ్రహం వ్యక్తం చేసింది.గత జనవరి 8న పశ్చిమ బెంగాల్, కోల్‌కతాలో ఐ ప్యాక్ సంస్థ ఆఫీసులపై, ఆ సంస్థ చీఫ్ ప్రతీక్ జైన్ ఇంటిపై ఈడీ దాడులు చేసింది. ఒక మనీ లాండరింగ్ కేసుపై విచారణలో భాగంగా ఈ దాడులు చేసింది. అయితే, ఈ దాడుల సందర్భంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హైడ్రామా నడిపారు. దాడులు జరుగుతున్న ఐ ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ ఇంటికి వెళ్లి ఈడీ కార్యకలాపాలకు అడ్డు తగిలారు. అంతేకాదు.. ప్రతీక్ జైన్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, ఇంకొన్ని కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు. అక్కడ్నుంచి ఐప్యాక్ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ కూడా ఈడీ దాడుల్ని అడ్డుకుని, ఇంకొన్ని డాక్యుమెంట్లు తీసుకుని మమత వెళ్లిపోయారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణ సందర్భంగా మమత తీరును సుప్రీం కోర్టు తప్పుబట్టింది.మమత విచారణకు అడ్డు తగలడం మంచి పరిణామం కాదని వ్యాఖ్యానించింది. "కేంద్ర దర్యాప్తు సంస్థ కార్యకలాపాలకు ఒక రాష్ట్ర సీఎం అడ్డుతగులుతారా..? దీనికి పరిష్కారం ఏంటి..మరో సీఎం కూడా ఇలాగే చేస్తే పరిస్థితి ఏంటి.. దీనికి పరిష్కారం ఉన్నప్పుడు మేం సరైన రీతిలో స్పందించాల్సిందే" అని కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు వ్యాఖ్యలపై మమత, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తరఫు లాయర్ శ్యామ్ దివాన్ స్పందిస్తూ దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలుకు సమయం కావాలన్నారు. అయితే, ఈడీ తరఫు న్యాయవాది తుషార్ మెహతా దీన్ని ఖండించారు.

## ఇరాన్ వార్ వ్యతిరేకించిన అధికారికి ట్రంప్ షాక్..

# వైట్ హౌస్ కీలక నిర్ణయం..



అమెరికా :ఇరాన్ :ఇరాన్ ఇజ్రాయెల్ తో కలిపి అమెరికా చేపట్టిన యుద్ధం ప్రారంభమై మూడు వారాలు గడుస్తున్నా ఇప్పటికీ ఫలితం లభించలేదు. మరోవైపు ఈ యు ద్ధంపై అమెరికాలో సైతం వ్యతిరేకత పెరు గుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ వార్ ను వ్యతిరేకిస్తూ అమెరికా ఉగ్రవాద నిరోధక దళం ఛీఫ్ జో కెంట్‌తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా అమె రికాతో పాటు పలు దేశాల్లో చర్చనీయా ంశంగా మారింది. ట్రంప్ విధానాల్ని సొంత అధికారులే వ్యతిరేకిస్తున్నారని ఇరాన్ కూడా ట్వీట్లు చేస్తోంది.ఈ నేపథ్యంలో వైట్ హౌస్ నష్టనివారణ చర్యలకు దిగింది. జో కెంట్ రాజీనామా వ్యవహారంపై స్పందించడంతో పాటు దీనిపై విచారణకు సైతం ఆదేశించింది. ఇరాన్ వార్ ఆపరేషన్స్ లో ఆయన పాత్ర లేదని స్పష్టం చేయడంతో పాటు, ప్రభుత్వంలో ఎక్కడైనా సమా చారం లీక్ అయిందేమో గుర్తించేందుకు అంతర్గత విచారణ జరుగుతోందని ప్రకటించింది. ఇరాన్ పై దాడుల తర్వాత ట్రంప్ సర్కార్ పై అంతర్గత విభేదాలపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో వైట్ హౌస్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు.

# పండుగల వేళ భారీ షాక్

## ఛార్జీల పెంపు



హైదరాబాద్ :వరుస పండుగల వేళ టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణీకులకు షాక్ ఇచ్చింది. పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ స్పెషల్ బస్సులను తిప్పుతోంది. ఈ మేరకు రూట్లను ఖరారు చేసింది. ప్రధానం గా ఈ నెల 17, 18 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తోంది. దీంతో, ఆ రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉం చేలా ఏర్పాట్లు చేసింది. అలాగే ఈ నెల 23వ తేదీ తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి ప్రత్యేక బస్సుల ఏర్పాటు పైన నిర్ణయం తీసుకుంది. కాగా, ఈ బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయించింది.ఉగాది, రంజాన్ వరుస సెలవులతో సొంత ఊర్లకు వెళ్లే వారితో రద్దీ ఏర్పడనుంది. ఇందుకు అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.

# ఏపీలో మరో కొత్త పథకం ప్రారంభం పూర్తి వివరాలివే.

అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ మరో కొత్త పథకాన్ని ఇవాళ ప్రారంభించింది. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం.. ఇవాళ దివ్యాంగశక్తి పథకం ద్వారా దివ్యాంగులకు సైతం ఈ అవకాశం కల్పించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఇవాళ సీఎం చంద్రబాబు దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అందించేలా దివ్యాంగశక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది .ఇవాళ మంగళగిరి బస్టాండ్ వద్ద ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. మంగళగిరి బస్టాండ్ నుంచి పాత మంగళగిరి రూట్ లో వీరు బస్సు ప్రయాణం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు



సాగారు. దివ్యాంగులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ పల్లె వెలుగు బస్సులో వారితో పాటు ప్రయాణించారు. డాన్ బాస్కో స్కూల్ మీదుగా డోలాస్ నగర్, ప్రకాశ్ నగర్, నులకపేట, ఉండవల్లి సెంటర్ మీదుగా పెనుమాక బస్టాప్ కు బస్సు చేరుకుంది.

ఈ పథకం ద్వారా ఏపీఎస్ఆర్టీసీ లోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. 21 కేటగిరీల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకం అమలు చేయబోతున్నారు. దివ్యాంగులకు వారి సహాయకులతో కలిపి 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.

# విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**టేకులపల్లి మండలం పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్**

**నమస్తే వార్త: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో పదవ తరగతి పరీక్షలు, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు.ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుండి వివరాలు పొందారు. ఈ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఏవైనా అవకాశాలు ఉండకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదు అని హెచ్చరించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ఆవరణలో పరిశుభ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టంగా సూచించారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. , పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది, కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ పాఠశాల కిచెన్ షెడ్, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్లకు అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. ఈ పర్యటనలో భాగంగా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు. బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్, ఎంపీడీవో, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన బోధన, బోధనేతర సిబ్బంది,మెడికల్ డాక్టర్ అధికారి వెంకటేష్, డాక్టర్ దేవా, సిహెచ్ఓ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన వేడుకలు

**- మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు సీనియర్ నాయకులు**

**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 18:**షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే శాలువతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో మోహన్ మంచి రాజకీయ నాయకుడిగా ఎదగాలని మోహన్ పై ఎల్లప్పుడూ తన ఆశీస్సులు ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అందే మోహన్,కు మున్సిపల్ చైర్మన్ అంగనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి: కలెక్టర్ అంకిత్






**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల ప్రాంతాల్లో నిశితంగా పరిశీలనలు జరిపి గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపల పాన్ షాపులు, దుకాణాల్లో సిగరెట్లు లేదా మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల వివరాలు మరియు నమోదు చేసిన కేసుల వివరాలను సమయానుకూలంగా అందించాలని కోరారు. వైద్య శాఖ పరిధిలో నిర్వహిస్తున్న డి-అడిక్షన్ కేంద్రాల్లో నమోదైన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా అధికంగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నార్కోటిక్ డాగ్స్ సహాయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అధికంగా బానిసలైన వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారుసమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో పర్యటన





**నమస్తే భారత్; భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
తెలంగాణ రాష్ట్రం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులు పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం నాడు దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు దేవస్థానం అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు అందించి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పర్ణశాలలోని గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా బోట్ షికార్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి: జిల్లా కలెక్టర్ అంకిత్






**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. డిసెంబర్--2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు మరియు సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. 31-12-2025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50 కోట్లు మంజూరు చేయబడగా, 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77%), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40%), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల లక్ష్యానికి గాను 18.44 కోట్లు (58.71%), అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92%) మంజూరు చేయబడినట్లు వివరించారు.ఎంఎస్ఎంఈ రంగంలో ?847.80 కోట్ల లక్ష్యానికి గాను ?563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62%), గృహ రుణాల్లో 26.30 కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43%) మంజూరు చేశారు. సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30 కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35 కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23%) మంజూరు చేయబడినట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాలు -- బ్యాంక్ లింకేజీ, ఎన్పీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.అనంతరం నాబార్డ్ వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రగిరి మార్ట్ లోగో సిద్ధం

**- ఐటీడీఏ పిఓ వెల్లడి**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
భద్రాచలం : భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భద్రగిరిమార్ట్ కు లోగో సిద్ధమైనట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ బుధవారం నాడు వెల్లడించారు. భద్రగిరిమార్టుకు చక్కని లోగో పంపించాలని ఆహ్వానం పలకగా అనేకమంది ఈ కాంపిటీషన్లో పాల్గొన్నారన్నారని, చక్కని లోగోలు పంపించారని ఇందులో ఉత్తమ దానిని ఎంపిక చేయడం జరిగిందని పిఓ ప్రకటించారు. శ్రీరామనవమికి ఈ భద్రగిరి మార్ట్ జరుగుతుందని ఈ చక్కని అవకాశాన్ని స్థానికులు ఉపయోగించుకోవాలని కోరారు.

# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన వేడుకలు

**- మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు సీనియర్ నాయకులు**

**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 18**:షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో మోహన్ మంచి రాజకీయ నాయకుడిగా ఎదగాలని మోహన్ పై ఎల్లప్పుడూ తన ఆశీస్సులు ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అందే మోహన్,కు మున్సిపల్ చైర్మన్ అంగనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో రైసింగ్ హైస్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ




**కోరుట్ల, జనతా న్యూస్:**
జగిత్యాల జిల్లాలోని కోరుట్ల కేంద్రంలో విశ్వం ఎడుటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ స్టేట్ లెవెల్ ఫైనల్స్--2 పోటీలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో రైసింగ్ హైస్కూల్ విద్యార్థులు తమ మేధస్సు, వేగం, గణిత నైపుణ్యాలతో తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు గర్వకారణమయ్యారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన శుభశ్రీ రెడ్డి, కమల్ నాథ్, అర్షన్ దానియల్, వేద శ్రీ, రిశ్వంత్ రెడ్డి, యూసుఫ్ అలీ, షేజాన్ ఉద్దీన్, అలీఫా, ఆనం, రుమెజా లకు సిల్వర్ మెడల్స్, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన చిన్నారుల విజయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి ఆనందాన్ని కలిగించాయి.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కుడెల రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు లిఖిత, శహనాజ్ బేగం, మోహన్, ఉపాధ్యాయులు వెన్నెల, సుమయ్య, మమత, కవిత తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు మేధస్సు అభివృద్ధి పోటీల్లో రాణించడం ఆనందదాయకమని, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా

**నమస్తే భారత్ షాద్ నగర్, మార్చి,18:**
మున్సిపల్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సాయిబాబా కాలనీ అధ్యక్షుడు మంగా శంకర్ (ఏఎస్ఎస్జీ) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.
అందే మోహన్ కౌన్సిలర్‌గా గెలిస్తే 127 కొబ్బరికాయలు కొడతానని అమ్మవారికి మొక్కుకున్న మంగా శంకర్, తన మొక్కును నిలబెట్టుకుంటూ జానంపేట భవాని అమ్మవారి ఆలయంలో 127 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం అందే మోహన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు మంగా శంకర్ తనయుడు మంగా అఖిల్ జన్మదినం కూడా కావడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. మంగా శంకర్ తన కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, సాయిబాబా కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాలనీ సమన్వయకర్త, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ, మాట ఇచ్చి నిలబెట్టుకోవడం గొప్ప లక్షణమని, మంగా శంకర్ చేసిన ఈ కార్యక్రమం నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుడి విజయానికి భక్తి, విశ్వాసంతో మొక్కు తీర్చుకోవడం ప్రశంసనీయం అన్నారు. అందే మోహన్‌తో పాటు మంగా అఖిల్‌కు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్, ఆర్టీసీ బాలస్వామి, మందారం నరసింహులు, మంగా శేఖర్, ర్యాకల అజయ్, పవన్ (బోల్ట్), భూషణ్ చిన్న, అబ్బీ, అల్లాడ నవీన్, మంగా శివ, చెన్నకేశవ, కే. కుమార్, రాంపల్లి కృష్ణ, సత్తయ్య తదితరులు పాల్గొని అందే మోహన్, మంగా అఖిల్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి, మంగా శంకర్ చేసిన కార్యక్రమాన్ని కొనియాడారు.

# ప్రజాపాలనాలో భాగంగ శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులను పరిశీలించిన కోరుట్ల మునిసిపల్ - కమిషనర్ మరియు మండల విద్యాధికారి







**కోరుట్ల :** ఈ రోజు కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ కటికవాడ,ఐచీ అయోధ్యపట్నం పాఠశాలలు,జిల్లా పరిషత్ ఖాగజీపురా పాఠశాలల శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను మునిసిపల్ కమిషనర్ డి.రవీందర్ మరియు మండల విద్యాధికారి గంగుల నరేశం గారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం మండల పరిషత్ కటికవాడ,ఐచీ అయోధ్యపట్నం పాఠశాలలు,జిల్లా పరిషత్ ఖాగజీపురా పాఠశాలల తరగతులు కూల్చివేసేందుకు పరిపాలన అనుమతి పొందినందున వాటిని కూల్చివేసి వాటి స్థానములో నూతన తరగతి గదుల మంజూరు నిమిత్తం అనుమతుల గురించి పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షోగ్రాభి, ప్రధానోపాధ్యాయులు ఇఫ్తికర్ అహ్మద్,నాగరాజు,శ్రీధర్ లు పాల్గొన్నారు

# నేషనల్ హెల్త్ మిషన్ జేపీసీ మహబూబాబాద్ ఉద్యోగులు అండగా నిలిచిన

**ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మీ గౌడ్**
**డా. కుమార్ దుంగ్రోతు**
**మిషన్ నేషనల్ హెల్త్ మిషన్ జేపీసీ**
**మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు)**





**నమస్తే భారత్:-మహబూబాబాద్**
జాతీయ ఆరోగ్య మిషన్ నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఎన్‌సీయూ కాంటిజెంట్ వర్కర్లకు సుమారు ఆరు నెలలుగా జీతాలు రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను. నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ మహబూబాబాద్ ఉద్యోగులు సమ్మీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ చిలువేరు సమ్మీ గౌడ్ (కేసముద్రం) దృష్టికి తీసుకెళ్లారు. సమ్మీ గౌడ్ స్పందించి, ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ఎస్ఎన్‌సీయూ కాంటిజెంట్ వర్కర్లకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను నేరుగా వారి ఇళ్లకు (బేతోలు గ్రామం) నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ద్వారా కాంటిజెంట్ వర్కర్లు సలేహా, మౌలబీ, రెహానా, వెంకటమ్మ, శివ మొత్తం 5 మందికి సమ్మీ గౌడ్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. కుమార్ దుంగ్రోతు మాట్లాడుతూ. ఆపదలో ఆదుకున్న ఏకైక వ్యక్తి సమ్మీ గౌడ్ . ఆయన అందించిన సహాయం, ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిది. మా ఉద్యోగులకు 'నేను ఉన్నాను' అని ముందుకు వచ్చిన నాయకుడు ఆయనే" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎన్‌సీయూ ఆయా సలేహా మాట్లాడుతూ, రోజువారి కూలికి వెళ్లిన వారు నెలకు పదివేల రూపాయలు. సంపాదిస్తున్నప్పటికీ, ఆరు నెలలుగా పనిచేస్తున్న తమకు ఒక్క రూపాయి కూడా అందని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో జీతాలు రాక ఇంట్లో కనీస నిత్యావసర సరుకులు కూడా లేని క్లిష్ట పరిస్థితిలో తమకు అండగా నిలిచిన సమ్మీ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ కార్యనిర్వహణ అధ్యక్షుడు డా. కందుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, ఉపాధ్యక్షురాలు దార్ల జ్యోతి, సభ్యులు నీల, సరిత, యజ్ఞేశ్వర్, ఖాజా పాషా, సత్తార్, యాకుబ్ పాషా, కిరణ్ మరియు బేతోలు గ్రామానికి చెందిన సుమారు 50 మంది పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - హెల్త్ మిషన్" కార్యక్రమం

**ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో పర్యటన**





**నమస్తే భారత్; భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**
తెలంగాణ రాష్ట్రం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులు పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం నాడు దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు దేవస్థానం అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు అందించి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పర్ణశాలలోని గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా బోట్ షికార్ చేశారు ఈ కర్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు. విశేష స్పందనమణుగూరు ఏరియా కంటి వైద్యులు సంజీవరావునమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

ప్రజా ఆరోగ్యం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - హెల్త్ మిషన్" కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా మారాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో విస్తృతంగా కంటి పరీక్షలు నిర్వహించడం విశేషం. మణుగూరు ఏరియా ఆసుపత్రికి చెందిన కంటి వైద్యులు గంజికుంట్ల సంజీవరావు ఆధ్వర్యంలో కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో ఈ నేత్ర వైద్య శిబిరాలు విజయవంతంగా జరిగాయి. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా ఈ పరీక్షలు నిర్వహించడం జరిగింది. చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించడం ద్వారా భవిష్యత్తులో పెద్ద సమస్యలు రాకుండా నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ శిబిరాల్లో మొత్తం సుమారు 1000 మందికి పైగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కరకగూడెం మండలంలో సుమారు 350 మంది విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు జరగగా, పినపాక మండలంలో సుమారు 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే మణుగూరు మండలంలో 325 మందికి, అశ్వాపురం మండలంలో 347 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్షల అనంతరం నాలుగు మండలాల్లో కలిపి సుమారు 40 మంది విద్యార్థుల్లో దృష్టిలోపం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వారికి అవసరమైన చికిత్స, కళ్లజోడులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ వైద్య శిబిరాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సంయుక్తంగా నిర్వహించాయి. స్థానిక అధికారుల సహకారం, వైద్య సిబంది కృషితో ఈ కార్యక్రమం సాఫల్యంగా సాగింది. ఈ సందర్భంగా ఆప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రతి విద్యార్థికి ఆరోగ్య రక్షణ కల్పించడం లక్ష్యమని తెలిపారు. మొత్తానికి, ప్రజా పాలన - హెల్త్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు చేరువ అవుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా వారి భవిష్యత్తు మరింత వెలుగొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం అభినందనీయమైంది.

# రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా కక్కునూరు వెంకటేష్ గుప్తా

**ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు**



**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 18:?షాద్‌నగర్ (ఫరూక్ నగర్)**
భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కక్కునూరు వెంకటేష్ గుప్తాను ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని వెంకటేష్ గుప్తాను శాలువా, పూలమాలలతో ఘనంగా గౌరవించారు.
?సేవా గుణానికి దక్కిన గుర్తింపు: ఎల్కుర్తి నారాయణ గుప్తా
?ఈ సందర్భంగా ఎల్కుర్తి నారాయణ గుప్తా మాట్లాడుతూ, కక్కునూరు వెంకటేష్ గుప్తాకు జిల్లా స్థాయి పదవి దక్కడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని కొనియాడారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సామాజిక సేవా కార్యక్రమాలే ఆయనను ఈ స్థాయికి చేర్చాయని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్ఠించాలని ఆకాంక్షించారు. ?అంకితభావం కలిగిన నాయకుడు: నీల రవీందర్ ?సామాజిక కార్యకర్త నీల రవీందర్ మాట్లాడుతూ, కార్యకర్తల పక్షాన నిలబడే నాయకుడు వెంకటేష్ గుప్తా అని ప్రశంసించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఆయన నియామకం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని, సామాజిక సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ?పాల్గొన్న ముఖ్యులు
?ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టంగుటూరి విజయకుమార్, బండారు శంకర్, గజవాడ యశ్వంత్, మలిపెద్ది శ్రీనివాస్ (పొట్టు) తో పాటు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ కమ్యూనిటీకి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయిలో ప్రాధాన్యత దక్కడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# పేద, వితంతు, వికలాంగ ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులతో కూడిన తోఫా కిట్లను పంపిణీ

**మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**
**వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి**
**మరిపెడ మున్సిపల్ కౌన్సిలర్లు**
**నమస్తే భారత్:-మరిపెడ**





మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం శివారులో ఉన్న మదర్సా-యే-ఇస్లామియా రౌజతుల్ బనాత్ బాలికల అరబ్బీ మదర్సా ఆవరణలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద, వితంతు, వికలాంగ ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులతో కూడిన తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మౌలానా సాదిక్, హాఫిజ్ సాజిద్ సమక్షంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి లు కిట్లను. అందజేశారు. ఈ. సందర్భంగా. మాట్లాడుతూ రంజాన్ పర్వదినంలో అవసరమైన వారికి సహాయం చేయడం గొప్ప సేవ అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మదర్సా అధ్యక్షులు సయ్యద్ సర్వర్ భాయ్, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, మదర్సా వ్యవస్థాపకులు షేక్ సత్తార్, మూడో వార్డు కౌన్సిలర్ పానుగోతు రాములు, నాలుగో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము, మాజీ వార్డ్ మెంబర్ గుండగాని వెంకన్న, బోడ రవి, గుంటి రవి, మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా, జేఏసీ సలీం, అఫ్సర్, హాజీ మహబూబ్, షబ్బీర్, అబ్దుల్ రహమాన్, సాదీర్, గౌస్, అబ్దుల్ సబూర్, షఫీ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి,సోదరభావానికి వేదికైన ఇఫ్తార్:టేకులపల్లిలో వెల్లివిరిసిన ఐక్యత!

**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 18**



రంజాన్ మాసంలో తెల్లవారుజామున (సహర్)నుండి సూర్యాస్తమయం(ఇఫ్తార్) వరకు నీరు కూడా తాగకుండా ఉపవాసం ఉంటారు.దీని ప్రధాన ఉద్దేశం ఆకలి విలువను తెలుసుకోవడం మరియు మనసుపై,శరీరంపై నిగ్రహాన్ని సాధించడం.దేవుని పట్ల భక్తిని పెంచుకోవడమే దీని పరమార్థం,ఇస్లాం ధర్మం ప్రకారం,అల్లాహ్ తన సందేశాన్ని(పవిత్ర ఖురాన్)ప్రవక్త ముహమ్మద్ (స)కి ఈ రంజాన్ మాసంలోనే ప్రసాదించడం ప్రారంభించారు.అందుకే ఈ నెలలో ముస్లింలు ఖురాన్ పఠనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.ధనికులు కూడా ఉపవాసం ఉండటం వల్ల,కడుపు కాలే పేదవాడి ఆకలి బాధ ఎలా ఉంటుందో స్వయంగా అనుభవ పూర్వకంగా తెలుస్తుంది.ఇది మనుషుల్లో దానగుణాన్ని పెంచుతుంది.అందుకే రంజాన్ మాసంలో 'జకాత్'(దానం)తప్పనిసరిగా ఇస్తారు.

గతంలో చేసిన తప్పులను ఒప్పుకుని,దేవుడిని క్షమాపణ వేడుకోవడానికి ఇది సరైన సమయంగా భావిస్తారు.చెడు ఆలోచనలు,అబద్ధాలు,కోపం వంటి వాటికి దూరంగా ఉండి మనసును నిర్మలంగా మార్చుకుంటారు.ఇఫ్తార్ విందుల లాంటి కార్యక్రమాల వల్ల అందరూ కలిసి కూర్చుని భోజనం చేస్తారు.ఇది కులమతాలకు అతీతంగా మనుషుల మధ్య ప్రేమను,ఐక్యతను పెంచుతుంది.మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి అద్దం పట్టింది.కులమతాలకు అతీతంగా,సోదరభావమే లక్ష్యంగా సాగిన ఈ వేడుకలో రాజకీయ ప్రముఖులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముస్లిం సోదరులకు సంఘీభావం ప్రకటించారు.ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మరియు ప్రముఖ నాయకులు లక్కినేని సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని,వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.పరమత సహనం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని,పండుగలు మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రసాద్,పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ చొరవతో ఏర్పాటు చేసిన ఈ విందులో ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకకు గోలియతండా సర్పంచ్ నాకా నాయక్,సులానగర్ సర్పంచ్ లక్ష్మ నాయక్,సీనియర్ నాయకుడు దాల్సింగ్ నాయక్,మాజీ ఎంపీటీసీ జాలాది అప్పారావు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు ఉప సర్పంచ్ అనంతల వసంత,ఆమెడ రేణుక,రామ,బాలాజీ,హుస్సేన్,లాలు నాయక్ మరియు వివిధ వార్డుల సభ్యులు ఈ విందులో పాల్గొన్నారు.ముస్లిం సోదరులతో కలిసి కూర్చొని విందు ఆరగించడం ద్వారా మత సామరస్యాన్ని చాటారు.రంజాన్ మాసం క్రమశిక్షణకు,త్యాగానికి ప్రతీక అని,ఇలాంటి సామూహిక విందులు గ్రామంలో ఐక్యతను చాటుతాయని స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమం చివరలో ముస్లిం పెద్దలు అతిథులను సాదరంగా గౌరవించి,వారి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు,ముస్లిం యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ ఛైర్మన్ అందే మోహన్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా

**నమస్తే భారత్ షాద్ నగర్, మార్చి,18:**







మున్సిపల్ కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ అందే మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సాయిబాబా కాలనీ అధ్యక్షుడు మంగా శంకర్ (ఏఎస్ఎస్జీ) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

అందే మోహన్ కౌన్సిలర్గా గెలిస్తే 127 కొబ్బరికాయలు కొడతానని అమ్మవారికి మొక్కుకున్న మంగా శంకర్, తన మొక్కును నిలబెట్టుకుంటూ జానంపేట భవాని అమ్మవారి ఆలయంలో 127 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం అందే మోహన్కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇదే రోజు మంగా శంకర్ తనయుడు మంగా అఖిల్ జన్మదినం కూడా కావడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది.మంగా శంకర్ తన కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, సాయిబాబా కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కాలనీ సమన్వయకర్త, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ, మాట ఇచ్చి నిలబెట్టుకోవడం గొప్ప లక్షణమని, మంగా శంకర్ చేసిన ఈ కార్యక్రమం నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుడి విజయానికి భక్తి, విశ్వాసంతో మొక్కు తీర్చుకోవడం ప్రశంసనీయం అన్నారు. అందే మోహన్తో పాటు మంగా అఖిల్కు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్, ఆర్టీసీ బాలస్వామి, మందారం నరసింహులు, మంగా శేఖర్, ర్యాకల అజయ్, పవన్ (బోల్ట్), భూషణ్ చిన్న, అబ్బో, అల్లాడ నవీన్, మంగా శివ, చెన్నకేశవ, కే. కుమార్, రాంపల్లి కృష్ణ, సత్తయ్య తదితరులు పాల్గొని అందే మోహన్, మంగా అఖిల్లకు శుభాకాంక్షలు తెలియజేసి, మంగా శంకర్ చేసిన కార్యక్రమాన్ని కొనియాడారు.

## ప్రైవేట్ విద్యుత్ బస్సులు రావడంతో కార్మికుల ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి

**కార్మికులకు రావలసిన వేతన సవరణను వెంటనే అమలు చేయాలి**
**కార్మికులపై వేధింపులు ఆపాలి**
**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ**



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 18,** ప్రైవేట్ విద్యుత్ బస్సులు రావడం వల్ల కార్మికుల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఏర్పడుతుందని ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో వద్ద బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపో కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు డిమాండ్లతో కూడిన బ్యానర్ పైన కార్మికుల సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ప్రైవేట్ కార్పొరేటర్ల కాకుండా ఆర్టీసీ విద్యుత్ బస్సులు కొనే విధంగా విధానంలో మార్పులు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు రావడం వల్ల కార్మికులు, ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఏర్పడుతుందన్నారు. హైదరాబాద్ రీజియన్ లో ఇప్పటికే నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల వల్ల మెకానిక్ లో మిగులుగా తేలేరని, వారిని కండక్టర్లుగా, డ్రైవర్లుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. కార్మికులకు రావలసిన 2021-2025 వేతన సవరణను వెంటనే అమలు చేయాలన్నారు. ఆర్టీసీలోని యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేసి యూనియన్ కార్యకలాపాలను అనుమతించాలని కోరారు. 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు పని భారంతో సతమతమవుతున్నారని శాస్త్రీయమైన సర్వే చేసి సరైన రన్నింగ్ టైం ఇవ్వాలని కోరారు. కార్మికులపై వేధింపులు ఆపాలని కార్మికులు పెద్ద సంఖ్యలో బ్యానర్ పై సంతకాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సూర్య, బి అగ్రయ్య, పాపయ్య, వెంకటయ్య, అశోక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 3.4 వార్డుల మంచినీటి సమస్యలను వేగవంతం చేశాం.

**మున్సిపల్ ఛైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి**
**నాలుగో వార్డ్ కౌన్సిలర్ మెరుగు రాము**

**నమస్తే భారత్ :-మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ మరియు 4వ వార్డుల ప్రజల మంచినీటి స్వప్నం నెరవేరబోతోంది. గత కొంతకాలంగా ఈ వార్డుల్లో నెలకొన్న తీవ్రమైన మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ ఛైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.?స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఛైర్మన్, సమస్య తీవ్రతను గుర్తించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అమృత్ పథకం కింద కొత్త పైప్లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించారు.యుద్ధ ప్రాతిపదికన పనులు.?సాధారణంగా నెలల తరబడి సాగే పనులను ప్రజల అవసరార్థం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. కేవలం కొద్ది రోజుల్లోనే పైప్లైన్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి.?మున్సిపల్ ఛైర్మన్ 3, 4 వార్డుల ప్రజల నీటి కష్టాలను చూసి పనులను వేగవంతం చేశాం. రాబోయే రెండు రోజుల్లోనే ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్లు ఇచ్చి, మంచినీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే మా మొదటి ప్రాధాన్యత.హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు వాసులు.?ఏళ్ల తరబడి నీటి కోసం అల్లాడుతున్న తమకు, ఛైర్మన్ చొరవ చూపి ఇంత త్వరగా పైప్లైన్ వేయించడం పట్ల 3, 4 వార్డుల నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాట ఇచ్చిన విధంగానే పనులు పూర్తి చేయిస్తున్న ఛైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి కి వార్డు వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతు భరోసాను ఒకే దఫాలో ఇవ్వాలి

**రెండు లక్షలకు పైగా ఉన్న రుణమాఫీని అమలు చేయాలి.**
**కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**
**పశ్యపద్మ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**






**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 18,** రైతు భరోసాను ఒకే దఫాలో ఇవ్వాలని రెండు లక్షల పైగా ఉన్న రుణమాఫీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ నాయకులు పశ్య పద్మ తెలిపారు. రంగారెడ్డి జిల్లా జిల్లా సమీకృత కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో పశ్యపద్మ, ప్రభు లింగం, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు పాల్గొన్నారు.

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రైతు భరోసాను ఒకే దఫాలో ఇవ్వాలని, రెండు లక్షలకు పైగా ఉన్న రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని,.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , రైతు భరోసా ఒకే దఫాలో రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు , మొక్కజొన్న పంటను మార్కెడ్ ద్వారా క్వింటా కు 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని , యూరియాను రైతులకు యాప్ ద్వారా అందించే విధానంలో లోపాలను సరిదిద్ది సక్రమంగా సులభతరంగా అందించాలన్నారు , కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,
తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్నారు.మహిళా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు , భూ భారతి మార్గదర్శకాలలో సాదా బైనామా కు సంబంధించి అమ్మిన వారి అంగీకారం -ఈ నిబంధనను తొలగించి సాదా బైనామా మార్గదర్శకాలను సవరించి అమలు చేయాలని, దీనివల్ల 9 లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందని పశ్యపద్మ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభు లింగం, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు , రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్ రెడ్డి ,మొయినాబాద్ మండల రైతు సంఘం నాయకులు యాదయ్య, శంషాబాద్ మండలం రైతు సంఘం నాయకులు శివారెడ్డి, మహిళా రైతు మహిళా నాయకురాలు వజ్రాల అరుణ, హరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.హామీలను నెరవేర్చాలని , రైతు భరోసా ఒకే దఫాలో రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు , యూరియాను రైతులకు యాప్ ద్వారా అందించే విధానంలో లోపాలను సరిదిద్ది సక్రమంగా సులభతరంగా అందించాలని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు , తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, మహిళా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, భూ భారతి మార్గదర్శకాలలో సాదా బైనామా కు సంబంధించి అమ్మిన వారి అంగీకారం -ఈ నిబంధనను తొలగించి సాదా బైనామా మార్గదర్శకాలను సవరించి అమలు చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు , రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్ రెడ్డి ,మొయినాబాద్ మండల రైతు సంఘం నాయకులు యాదయ్య, శంషాబాద్ మండలం రైతు సంఘం నాయకులు శివారెడ్డి, బీసీ సంఘ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్నాటి యాదయ్య, మహిళా రైతు మహిళా నాయకురాలు వజ్రాల అరుణ, హరిత, చంద్రకళ , ఇతర రైతు మహళలు తదితరులు పాల్గొన్నారు.

## పానుగోతు రవి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**రూ.1,60,000 రాష్ట్ర సంఘ కుటుంబ భరోసా ,**
**మరిపెడ మండల సభ్యుల సహాయం 10000.00**



**నమస్తే భారత్:-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా జిల్లామరిపెడ మండలానికి చెందిన దివంగత ఫోటోగ్రాఫర్ కీ.శే. పానుగోతు రవి కుటుంబ సభ్యులకు రూ. 1,60,000 రాష్ట్ర సంఘ కుటుంబ భరోసా , మరియు మరిపెడ మండల సభ్యుల సహాయం 10000.00 రూ. ల సహాయాన్ని ది.,బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కుటుంభ భరోసా ఇంచార్జి సూరిబాబు చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా అధ్యక్షులు తోట సుభాష్.జిల్లా ప్రధాన కార్యదర్శి కేస సందీప్ జిల్లా కోశాధికారి - కడుదుల రవి జిల్లా గౌరవఅధ్యక్షులు. రెడీన్ లక్ష్మణ్ మానుకోట జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు.షేక్.ఫక్రుద్దీన్.మానుకోట మండల అధ్యక్షుడు షేక్ షరీఫ్.మానుకోట మండల కోశాధికారి వంశీ మరిపెడ మండల అధ్యక్షులు జాటోతు నరేష్ మండల ప్రధాన కార్యదర్శి జాటోతు నరెందర్ కోశాధికారి -- గంధం నర్సయ్య మరిపెడ మండల సభ్యులు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ లక్ష్మీనారాయణ ,భద్రు ,దశరథ బ్రహ్మం,సాయి రమేష్,శ్రీకాంత్ , రాజు, గణేష్,సంపత్, మధు, రేఖ రమేష్, తదితర స్థానిక ఫోటోగ్రాఫర్లు.తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం 6 గారెంటీలను అమలు చేయాలి

**రాజేంద్రనగర్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన భాజపా నాయకులు**




**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 18,** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని రాజేంద్రనగర్ ఎంఆర్ఓ కు భాజపా నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బుధవారం రాజేంద్రనగర్ తాసిల్దార్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పథకాలలో 6 గ్యారంటీల పథకాన్ని అమలు చేయాలని భాజపా నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అలవికాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమం భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ దిడ్డి మోహన్ రావు





**ములుగు జిల్లా (ప్రతినిధి )నమస్తే భారత్**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పండగ సందర్భంగా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలోని మైనార్టీ సోదరులకు సర్పంచ్ దిడ్డి మోహన్ రావు బుధవారం 128 రంజాన్ తోఫాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామంలోని పేద మైనార్టీ కుటుంబాలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలతో పేద ముస్లిం మైనారిటీలు నీతి న్యాయం నిబద్ధత సేవా గుణంతో ముందుకు సాగుతారని వివరించారు. పవిత్ర రంజాన్ మాసంలో గ్రామంలోని పేద మైనార్టీ వర్గాలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు

గ్రామ పంచాయితీ అభివృద్ధిలో మైనారిటీల పాత్ర ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఆర్ఐ రాజు, జీపీఓ డి. రవీందర్ మాజీ సర్పంచ్ లు ముజాఫర్ హుస్సేన్ పులి నర్సయ్య అక్రమ్, ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, రెహమాన్, సయ్యద్ హుస్సేన్, యాకూబ్, సద్దాం, ఆసిఫ్, రజాక్, షబ్బీర్, అనిల్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారులి

# ఉగాది, రంజాన్ పండగల సందర్భంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం నిర్వహణ





**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్18:** షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఉగాది మరియు రంజాన్ పండగల సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ఏ సి పిఆధ్వర్యంలో జరిగింది. షాద్ నగర్ పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన వివిధ మతాల ప్రముఖులు, మత పెద్దలు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గౌరవనీయ పౌరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు మరియు పౌరులు ఉగాది మరియు రంజాన్ పండుగలను పరస్పర గౌరవభావంతో, సోదరభావంతో, ప్రశాంతంగా జరుపుకోవాలని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఏ సి పి మాట్లాడుతూ పండుగల సందర్భంగా శాంతి భద్రతల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తిగా చేయబడతాయని హామీ ఇచ్చారు. అలాగే ఎవరైనా ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినా లేదా ఏ మతానికి చెందిన వారి మతభావాలను దెబ్బతీసే చర్యలు చేపట్టినా, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ శాంతి సమావేశాన్ని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నిర్వహించారు. సమావేశంలో అన్ని మతాలకు చెందిన ప్రముఖ నాయకులు, మత పెద్దలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సఖ్యతతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని పోలీసు అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కిమ్స్‌లో అరుదైన శస్త్రచికిత్స – మూడేళ్ల చిన్నారికి వినికిడి సమస్యను తొలగించిన వైద్యులు



వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారులకు కొత్త ఆశాకిరణంగా నిలిచే అరుదైన వైద్యం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేశారు. అక్కడి వైద్యులు మూడేళ్ల చిన్నారిపై అత్యాధునిక "స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్" శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. దీని ద్వారా తీవ్రమైన చెవిటితనంతో బాధపడుతున్న పిల్లలకు మళ్లీ వినికిడి, మాటల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని వైద్యులు వెల్లడించారు.

ఈ శస్త్రచికిత్స విశేషాలను కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఈఎన్‌టీ విభాగాధిపతి, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రవైద్య నిపుణుడు డాక్టర్ జనార్ధన్‌రావు జగిని, చీఫ్ ఆడియాలజిస్ట్, క్లినికల్ స్పెషలిస్ట్ డాక్టర్ శివప్రసాద్ బొడ్డుపల్లి, ఆడియాలజిస్ట్ డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, చిన్నారుల్లో వినికిడి లోపాన్ని తొందరగా గుర్తించి సరైన సమయంలో కాక్లియర్ ఇంప్లాంటేషన్ చేస్తే భాషా, మాటల అభివృద్ధిలో అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.

చిన్న వయసులో శస్త్రచికిత్స ఎందుకు ముఖ్యం? : వైద్యుల ప్రకారం, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను చిన్న వయసులోనే చేయడం ఎంతో కీలకం. ముఖ్యంగా మూడు సంవత్సరాల వయస్సులో ఇలాంటి చికిత్స అందితే, పిల్లల్లో మాట్లాడే సామర్థ్యం, వినికిడి స్పందన, భాషను అర్థం చేసుకునే శక్తి వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

"సరైన సమయంలో శస్త్రచికిత్స జరిగితే పిల్లలు సాధారణ పిల్లల మాదిరిగా సంభాషణ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది" అని వైద్యులు పేర్కొన్నారు. ఈ చిన్నారికి మూడేళ్ల వయసులో శస్త్రచికిత్స చేయడం వల్ల తోటి పిల్లలతో సమానంగా వినడం, మాట్లాడడం నేర్చుకునే అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని చెప్పారు

కాక్లియర్ ఇంప్లాంట్ అంటే ఏమిటి? : కాక్లియర్ ఇంప్లాంట్ అనేది సాధారణ వినికిడి యంత్రాలకంటే భిన్నమైన ఆధునిక వైద్య పరికరం. తీవ్రమైన వినికిడి లోపం ఉన్నవారికి, ముఖ్యంగా 70 శాతం కంటే ఎక్కువ వినికిడి నష్టం ఉన్నప్పుడు, సాధారణ హియరింగ్ ఎయిడ్స్ సరైన ప్రయోజనం ఇవ్వకపోతే దీనిని సూచిస్తారు. ఇది చెవిలోని దెబ్బతిన్న భాగాల పనిని కొంతవరకు భర్తీ చేస్తూ, శబ్ద సంకేతాలను నేరుగా వినికిడి నాడులకు చేరవేసే విధంగా పనిచేస్తుంది. దీంతో బాధితుడు శబ్దాలను గుర్తించే సామర్థ్యాన్ని పొందే అవకాశం ఉంటుంది.

స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ ప్రత్యేకత ఏమిటి? : ఈ కేసులో ఉపయోగించిన స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ సంప్రదాయ పరికరాల కంటే మరింత ఆ తీవ్రమైన వినికిడి లోపం ఉన్నవారికి, ముఖ్యంగా 70 శాతం కంటే ఎక్కువ వినికిడి నష్టం ఉన్నప్పుడు, సాధారణ హియరింగ్ ఎయిడ్స్ సరైన ప్రయోజనం ఇవ్వకపోతే దీనిని సూచిస్తారు. ఇది చెవిలోని దెబ్బతిన్న భాగాల పనిని కొంతవరకు భర్తీ చేస్తూ, శబ్ద సంకేతాలను నేరుగా వినికిడి నాడులకు చేరవేసే విధంగా పనిచేస్తుంది. దీంతో బాధితుడు శబ్దాలను గుర్తించే సామర్థ్యాన్ని ఎధునికంగా ఉండటం విశేషం. దీనిలో భవిష్యత్తులో టెక్నాలజీ అభివృద్ధికి అనుగుణంగా అప్‌గ్రేడ్‌లు పొందే సామర్థ్యం ఉంటుంది. అంటే కొత్త సాఫ్ట్‌వేర్, సాంకేతిక మెరుగుదలలను భవిష్యత్తులో కూడా ఈ పరికరంలో అనుసంధానం చేసుకునే వీలుంటుంది. ఈ లక్షణం వల్ల దీర్ఘకాలంలో రోగికి మరింత మెరుగైన వినికిడి అనుభవం లభించే అవకాశం ఉందని వైద్యులు వివరించారు.

ముందస్తు నిర్ధారణే విజయానికి మూలం : వినికిడి లోపం ఉన్న పిల్లల విషయంలో తొందరగా నిర్ధారణ చేయడం, వెంటనే తగిన చికిత్స అందించడం చాలా అవసరమని డాక్టర్లు స్పష్టం చేశారు. ఆలస్యం జరిగితే పిల్లల మాటల అభివృద్ధి, సామాజిక పరస్పర సంబంధాలు, విద్యా ప్రగతిపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందుకే తల్లిదండ్రులు చిన్నారుల్లో శబ్దాలకు స్పందన తగ్గడం, పిలిచినా చూడకపోవడం, మాటల అభివృ తీవ్రమైన వినికిడి లోపం ఉన్నవారికి, ముఖ్యంగా 70 శాతం కంటే ఎక్కువ వినికిడి నష్టం ఉన్నప్పుడు, సాధారణ హియరింగ్ ఎయిడ్స్ సరైన ప్రయోజనం ఇవ్వకపోతే దీనిని సూచిస్తారు. ఇది చెవిలోని దెబ్బతిన్న భాగాల పనిని కొంతవరకు భర్తీ చేస్తూ, శబ్ద సంకేతాలను నేరుగా వినికిడి నాడులకు చేరవేసే విధంగా పనిచేస్తుంది. దీంతో బాధితుడు శబ్దాలను గుర్తించే సామర్థ్యాన్ని పొందే అవకాశం ఉంటుంది.

స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ ప్రత్యేకత ఏమిటి? : ఈ కేసులో ఉపయోగించిన స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ సంప్రదాయ పరికరాల కంటే మరింత ఆధునికంగా ఉండటం విశేషం. దీనిలో భవిష్యత్తులో టెక్నాలజీ అభివృద్ధికి అనుగుణంగా అప్‌గ్రేడ్‌లు ఎద్ధి ఆలస్యం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణులను సంప్రదించాలని సూచించారు.

ప్రత్యేక వైద్యంలో కిమ్స్‌కు మరో మైలురాయి : ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో కిమ్స్ ఆస్పత్రి ప్రత్యేక వైద్య సేవల్లో మరో మైలురాయిని చేరిందని వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆధునిక సాంకేతికతను వినియోగించి పిల్లల జీవితాలను మార్చే విధంగా వైద్య సేవలు అందించడం ద్వారా ప్రత్యేక ఆరోగ్య సేవల రంగంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతోందని చెప్పారు.కొత్త జీవితానికి నాంది : స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఆధునిక చికిత్సలు వినికిడి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు కొత్త జీవితం ప్రసాదిస్తున్నాయి. సరైన సమయంలో వైద్య సహాయం అందితే, వారు కూడా సాధారణ పిల్లల మాదిరిగా వినడం, మాట్లాడడం, నేర్చుకోవడం సాధ్యమవుతుందని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. దీనితో వినికిడి లోపంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ విజయం కొత్త నమ్మకాన్ని, ఆశను నింపుతోంది.

# విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**టేకులపల్లి మండలం పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్**





**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 18**

జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో పదవ తరగతి పరీక్షలు,విద్యార్థుల పఠన సామర్థ్యం,పాఠశాల మౌలిక సదుపాయాలు,ప్రజలకు అందుతున్న వైద్య సేవల నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు శాతం,పర్యవేక్షణ చర్యలను సమీక్షించి,విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుండి వివరాలు పొందారు. ఈ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఏవైనా అవకాశాలు ఉండకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని,పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా,ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదు అని హెచ్చరించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం,ఆవరణలో పరిశుభ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి,భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టంగా సూచించారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,తరగతి గదులను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్,తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి,వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి,ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది,కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని,లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ పాఠశాల కిచెన్ షెడ్, వాటర్ ప్లాంట్,గ్యాస్ సిలిండర్లు, ఆర్ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్లకు అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి,ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత,పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. ఈ పర్యటనలో భాగంగా,ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య,నిర్వహించిన వైద్య పరీక్షలు,లబ్ధి పొందిన రోగుల వివరాలను తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా,100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు. బీపీ,షుగర్,ల్యాబ్ పరీక్షలు,గైనకాలజీ,జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్, పీడియాట్రిక్,డెంటల్,ఆఫ్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్,తాసిల్దార్ వీరభద్రం,ఎంపీడీవో మల్లీశ్వరి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,బోధన,బోధనేతర సిబ్బంది,మెడికల్ డాక్టర్ అధికారి వెంకటేష్,డాక్టర్ దేవా,సిహెచ్ఓ పార్వతి,టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతాల వనరులపై బీజేపీకి ఉన్న శ్రద్ధ వారి అభివృద్ధిపై లేదు

**ఆదివాసీ హక్కుల పరిరక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలం**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**








**అణగారిన వర్గాల ఆత్మగౌరవం కాంగ్రెస్**

**న్యూఢిల్లీ లోని ఇందిరా భవన్‌లో జరిగిన ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సీతక్క**

న్యూఢిల్లీఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, ఆ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై మాత్రం కనిపించడం లేదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఖనిజ సంపద, అటవీ వనరుల పై ఉన్న శ్రద్ధ అక్కడి ఆదివాసీలపై లేదని మండిపడ్డారు. గ్రామ స్వయం పాలనకు కీలకమైన గ్రామ సభలను, పెసా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభల అనుమతి లేకుండా అనేక ప్రాజెక్టులను అమలు చేయడం ద్వారా ఆదివాసీల హక్కులను హరిస్తోందని ఆమె ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు.

భారతదేశ ఆత్మగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో కాంగ్రెస్ చారిత్రాత్మకంగా ముందుంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, స్వాభిమానాన్ని కాపాడటం కోసం ఆందోళనకు కాంగ్రెస్ సిద్ధమని స్పష్టం చేశారు.

న్యూఢిల్లీ లోని ఇందిరా భవన్‌లో లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు విక్రాంత్ భూరియా అధ్వర్యంలో బుధవారం నాడు ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ గిరిజన సమాజాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, స్వయం పాలన బలోపేతం వంటి అంశాలపై ఆమె తన అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజనుల అస్థిత్వాన్ని కాపాడుతూ, వారి అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను, ప్రవేశ పెట్టిన చట్టాలను వివరించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు దేశ సంపదలో అంతర్భాగమని పేర్కొన్నారు. అందుకే తొలి ప్రధాని నెహ్రూ హయం నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు పాటు పడ్డాయని గుర్తు చేశారు. కాని బీజేపీ పాలనలో అడవి బిడ్డల భూములు, అటవీ వనరులు, జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులు రావడం అత్యంత ఆందోళనకరమని ఆమె అన్నారు. అభివృద్ధి అనేది ప్రజల సంక్షేమాన్ని కాపాడుతూ, వారి గౌరవాన్ని నిలబెట్టే విధంగా ఉండాలని తెలిపారు. కాని ప్రస్తుతం మైనింగ్ కార్యకాలపాల కోసం అడవులను పర్యవరణాన్ని ద్వంసం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలను వనరుల నిల్వలుగా మాత్రమే చూస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను స్వాధీనం చేసుకోవడం, వారి అనుమతి లేకుండా ప్రాజెక్టులను అమలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అన్నారు. అదేవిధంగా, గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, వేష భాషలను, ప్రత్యేక గుర్తింపును దెబ్బతీసే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనులను వనవాసులుగా పేర్కొంటూ వారి అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు.

ఆదివాసీలకు విద్య, వైద్య సదుపాయాలు పెంపొందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సంక్షేమ పథకాల ద్వారా గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. గిరిజన ఆదివాసీ యువతను ఆర్థికంగా బలపరచడానికి స్వయం ఉపాధి అవకాశాలు, అటవీ ఉత్పత్తులకు సరైన ధరలు కల్పించే విధానాలు అమలు చేయాలని కోరారు.

గ్రామ సభల ఆమోదం లేకుండా ఎలాంటి భూసేకరణలు, ప్రాజెక్టులు చేపట్టకూడదని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ విధానాలు రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తూ గిరిజనుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీ గిరిజన సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఆయా వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యచరణ రూపొందించారు.

గురువారం,
మార్చి 19, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# స్టే తెచ్చుకున్నారు...
# ఆ పై నోటిఫికేషన్ ఆపేశారు..?

-- ఫాక్స్ సాగర్ చెరువు బఫర్ జోన్ లో నిర్మాణాల ఆరోపణలపై కోర్టును ఆశ్రయించిన "మకుట"

-- నిర్మాణ అనుమతుల రద్దు ప్రక్రియకు 2025 ఆగస్టు నెలలో స్టే తెచ్చుకున్న "మకుట హారిజన్"

-- అనంతరం అక్టోబర్ నెలలో ఫాక్స్ సాగర్ ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వద్దంటూ కలెక్టర్ కు అభ్యర్థన

-- ఈ మేరకు అప్పటి మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ హెచ్ఎండిఏ కు లేఖ

-- చెరువు బఫర్ జోన్ లోకి వస్తుందని నివేదికలపై..


-- ఫాక్స్ సాగర్ ఫైనల్ నోటిఫికేషన్ పై ఇప్పటివరకు లేని చర్యలు


-- చర్యలు తీసుకోవద్దంటూ స్టే తెచ్చుకున్న నిర్మాణ సంస్థపై..

-- నిర్మాణ పనులను ఆపేలా అధికారి యంత్రాంగం అడ్రస్ తెచ్చుకోలేకపోయింది

-- దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణ సంస్థ పనులు చక చక..

-- జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువు బఫర్ జోన్ నిర్మాణాలపై నేటి వరకు లేని చర్యలు



**నమస్తే భారత్, కుత్బుల్లాపూర్:**
ఓ నిర్మాణ సంస్థకు చెందిన భారీ నిర్మాణం చెరువు యొక్క బఫెలో జోన్ ప్రాంతంలోకి వస్తుందని అధికారులు నివేదికలు ఇవ్వడం ఆపై ఆ నిర్మాణాలకు సంబంధించిన అనుమతులకు రద్దు చేయాల్సిందిగా సిఫార్సు చేయటం వంటి పరిమాణాలతో సదరు నిర్మాణ సంస్థ కోర్టును ఆశ్రయించి ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా చూడాలంటూ అధికారుల చర్య పై "స్టే" తెచ్చుకుంది. అంతేకాదు ఆ చెరువు యొక్క ఫైనల్ నోటిఫికేషన్ కూడా విచారణ అయ్యేంతవరకు ఆపాలని అభ్యర్థించడం దానికి అధికారి యంత్రాంగం హెచ్ఎండిఏ కు సిఫార్సు చేయటం వంటివి చక చక జరిగిపోయాయి. కానీ చెరువులో అక్రమ నిర్మాణం జరుగుతోందని ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణం మాత్రం ఆగలేదు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండి మైసమ్మ మండలం కొంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న "మకుట హెురిజన్" నిర్మాణ పనులపై విమర్శలు తలెత్తుతున్నాయి.

## నిర్మాణ అనుమతులు రద్దు చేయద్దు..


కొంపల్లి గ్రామంలోని ఫాక్స్ సాగర్ (జీడిమెట్ల చెరువు) బఫర్ జోన్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై తెలంగాణ హైకోర్టు 2025 ఆగస్టు నెలలో మకుట డెవలపర్స్ చేపట్టిన ప్రాజెక్టుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని కొంపల్లి మున్సిపాలిటీని ఆదేశిస్తూ స్టే విధించింది. సర్వే నంబర్లు 179/ఆ, 180లో మకుట డెవలపర్స్ నిర్మాణాలను చేపట్టింది. అయితే, ఈ నిర్మాణాలు ఫాక్స్ సాగర్ నాలా బఫర్ జోన్‌లో ఉన్నాయని ఇరిగేషన్ శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా, కొంపల్లి మున్సిపాలిటీ గతంలో ఇచ్చిన నిర్మాణ అనుమతులను రద్దు చేసేందుకు ప్రక్రియ ప్రారంభించింది. దీనిని సవాలు చేస్తూ డెవలపర్స్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది మకుట డెవలపర్స్. రీ-సర్వే నిర్వహించకుండానే తమ అనుమతులను రద్దు చేయడం చట్టవిరుద్ధమని, హెచ్ ఎం డి ఎ, మున్సిపల్ అధికారుల నుండి అన్ని అనుమతులు పొంది నిర్మాణ పనులు జరుపుతున్నామని పిటిషన్ లో తెలిపారు. దీంతో సెప్టెంబర్ 15, 2025 నిర్మాణాలపై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించారు.

## ఫైనల్ నోటిఫికేషన్ పై కూడా..

ఫాక్స్ సాగర్ విచారణ ఫలితం తేలే వరకు తుది నోటిఫికేషన్‌ను ఖరారు చేయవద్దని మకుట డెవలపర్స్ నిర్మాణ సంస్థ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించింది. వీరి అభ్యర్థన మేరకు అప్పటి జిల్లా అడిషనల్ కలెక్టర్ హెచ్ఎండిఏ కు లేఖ రాశారు. దీంతో ఫాక్ సాగర్ ఫైనల్ నోటిఫికేషన్ కూడా ఆగిపోయినట్లుగా తెలుస్తుంది. అయితే ఫాక్స్ సాగర్ చెరువుకు సంబంధించిన ఫైనల్ నోటిఫికేషన్ గతంలోని సిద్ధమైనట్లుగా చెబుతున్నారు.

## మకుట డెవలపర్స్ పై ఆరోపణలు ఏమిటి..?

2013 లో సర్వే ఆఫ్ లేక్స్ ఇన్ జిహెచ్ఎంసి ఏరియా ప్రాజెక్టులో భాగంగా అప్పటి అధికారులు జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువును సర్వే చేసి ప్రాథమికంగా హద్దులను నిర్ణయించారు. జీడిమెట్ల, కొంపల్లి, దూలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో వివిధ సర్వే నెంబర్ల లో ఈ చెరువు దాదాపుగా 482 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్నదని పేర్కొంటూ వాటికి హద్దులుగా 88 కోఆర్డినేట్స్ లతో చెరువు యొక్క నక్ష ను రూపొందించారు. దీని ప్రకారం మకుట హారిజన్ వారు చేపట్టిన భారీ నిర్మాణం ఫాక్స్ సాగర్ చెరువు కోఆర్డినేట్స్ 58, 59 లా మధ్య ఉన్న బఫర్ జోన్ ప్రాంతంలో వస్తున్నట్లుగా స్పష్టంగా తెలుస్తుంది అని చెబుతున్నారు. ఆధారంగా హెచ్ఎండిఎల్ లేక్స్ లో ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ , కడస్ట్రాల్ మ్యాప్స్ లను ఆధారంగా చూపిస్తున్నారు. కాగా కఠిన చర్యలు తీసుకోకుండా నిర్మాణ సంస్థ న్యాయస్థానం నుంచి స్టే తెచ్చుకున్న సందర్భంలో, అదే రీతిలో నిర్మాణ సంస్థ కూడా ఎటువంటి నిర్మాణాలు చేయకుండా అనే కోణంలో అధికారులు కోర్టు నుంచి ఆర్డర్లు ఎందుకు పొందలేకపోయారని ప్రశ్నిస్తున్నారు స్థానికులు.





# బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలి

**: మాజీ మంత్రి తలసాని డిమాండ్**



హైదరాబాద్ : జనాభా లో 50 శాతం ఉన్న బీసీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్ అయిపోయాయని అన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హు లైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

## ఉగాది అంటే కేవలం
# కొత్త సంవత్సర ఆరంభం మాత్రమే కాదు...

ఉగాది అంటే కేవలం కొత్త సంవత్సర ఆరంభం మాత్రమే
కాదు... అది మన ఆలోచనలకు, మన లక్ష్యాలకు, మన జీవన విధానానికి ఒక కొత్త దిశను చూపించే పవిత్రమైన సందర్భం. ప్రతి ఉగాది మనకు చెబుతుంది --- "మార్పును స్వీకరించు... అభివృద్ధిని ఆహ్వానించు..."
ఈ శుభ సందర్భంలో మీ అందరికీ
హృదయపూర్వకంగా
"శ్రీ పరాభవ సంవత్సర శుభాకాంక్షలు!"
ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి అద్దం పడతాయి. తీపి, చేదు, పులుపు, కారం, ఉప్పు, వగరు... ఇవన్నీ కలిసే జీవితం పరిపూర్ణం అవుతుంది.
ఆనందం, బాధ, ఆశ్చర్యం, ఉత్సాహం, సాధారణం, సవాళ్లు --- ఇవన్నీ జీవన ప్రయాణంలో అనివార్యమైన భాగాలు.
అదే విధంగా, ఈ ఆధునిక యుగంలో కృత్రిమ మేధస్సు కూడా మన జీవితంలో ఒక "షడ్రుచుల అనుభవం"గా మారింది:
తీపి -- పనులు సులభం అవుతున్నాయి, సమయం ఆదా అవుతోంది
చేదు -- కొన్ని ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి, భవిష్యత్తుపై ఆందోళన పెరుగుతోంది
పులుపు -- కొత్త ఆవిష్కరణలు మనల్ని ఆశ్చర్యపరుస్తున్నాయి
కారం -- కొత్త అవకాశాలు, సృజనాత్మకతకు వేదికలు ఏర్పడుతున్నాయి
ఉప్పు -- రోజువారీ జీవితంలో ఏ ఐ ఒక సాధారణ భాగంగా మారింది
వగరు -- డేటా భద్రత, నైతిక విలువలపై కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి
అంటే, ఉగాది పచ్చడిలా ఏ ఐ కూడా మిశ్రమ అనుభవాల సమాహారం. అది మంచిదా చెడా అనేది కాదు... మనము దాన్ని ఎలా ఉపయోగిస్తామనేదే అసలు ప్రశ్న.
అందుకే ఈ కాలంలో అత్యంత అవసరం మానవ మేధస్సు --- మనిషి విలువలు, వివేకం, భావోద్వేగ బలం.
ఈ నూతన తెలుగు సంవత్సరంలో మనం ఒక గొప్ప సంకల్పం తీసుకోవాలి:
"నూతన నైపుణ్యాలతో నూతన జీవితాన్ని నిర్మించుకోవాలి."
ప్రతిరోజూ కొత్త విషయాన్ని నేర్చుకోవాలి
టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి
భావోద్వేగాలను అర్థం చేసుకుని నియంత్రించుకోవాలి
సృజనాత్మకతను పెంపొందించుకోవాలి
సమాజానికి ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలి
ఇలా మనం మనల్ని మలుచుకుంటేనే నిజమైన ఉగాది జరుపుకున్నట్టవుతుంది.
ఉగాది పచ్చడిలోని రుచులను ఎలా స్వీకరిస్తామో, అలాగే జీవితంలోని ప్రతి అనుభవాన్ని సానుకూలంగా తీసుకుని ముందుకు సాగితే మన జీవితం సార్థకం అవుతుంది.
ఈ ఉగాది మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి...
మనలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలి...
మన అడుగులు విజయపథంలో దూసుకెళ్లాలి...
మరొక్కసారి మీ అందరికీ
హృదయపూర్వకంగా
శ్రీ పరాభవ సంవత్సర శుభాకాంక్షలు!



-- మధుబాబు చికిలే
సామాజిక వేత్త.

# అందమైన అమ్మాయిలు, ఆంటీలతో మాట్లాడండి అని యాడ్స్.. అవి తీయటి మాటలు కాదు..

హైదరాబాద్ : "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు." అంటూ మీ మొబైల్‌లో యాడ్స్ వస్తున్నాయా? ఒక్క క్లిక్‌తో మీ జీవితం ప్రమాదంలో పడొచ్చు జాగ్రత్త! సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదు.. నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది అని పేర్కొన్నారు.ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని సజ్జనార్ స్పష్టం చేశారు. మాయమాటలకు బుట్టలో పడి వారు




సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లే అని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని తెలిపారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడుదమని వీడియో కాల్ చేస్తే.. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ సెక్స్‌టార్షన్ కు దిగుతారని చెప్పారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు.
యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కారు.. ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు సూచించారు.

# ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణభవన్‌లో పంచాంగ శ్రవణం




హైదరాబాద్ : తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా రేపు (మార్చి 19న) బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో పూజా కార్యక్రమం, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 10 గంటలకు ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమం ఉంటుంది.వేదపండితులు పూజా కార్య క్రమం నిర్వహించిన అనంతరం అందరికీ ఆశీర్వ చనాలు అందించనున్నారు. ఈ కార్య్ర కమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొ ననున్నారు.

# హనుమకొండలో తండ్రీకూతుళ్లు సజీవదహనం.. అల్లుడే హంతకుడా



హనుమకొండ: హనుమకొండ జిల్లాలో ఘోరం జరిగింది. అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవదహనమై కనిపించారు. కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహ కల్పలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది.
వివరాల్లోకి వెళ్తే.. మృతులను రాజశేఖర్ (54), రాజశ్రీ (24)గా గుర్తించారు. కాగా, రాజశ్రీకి 2023లో ప్రవీణ్ అనే యువకుడితో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు కూడా ఉన్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగా ప్రవీణ్.. వారిద్దరి ఒంటిపై డీజిల్ పోసి నిప్పు పెట్టినట్లుగా అనుమానిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. ఇక ప్రవీణ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# రోడ్డున పడుతున్న గిగ్ వర్కర్లు, ప్రత్యామ్నాయంగా

హైదరాబాద్ :గ్యాస్ కొరత ఉపాధి దెబ్బ తీస్తోంది. గ్యాస్ సిలిండర్ల కొరత పెరిగింది. దీని కారణంగా చిన్న హోటళ్లు, ధాబాలు, క్లౌడ్ కిచెన్లు తమ కార్యకలాపాలు తగ్గించుకోవాల్సి రావడంతో ఫుడ్ డెలివరీ ఆర్డర్లు గణనీయంగా పడిపోయాయి. ఒకటేమిటీ ... చిన్న బండ్ల వ్యాపారాల నుండి పెద్ద రెస్టారెంట్ల వరకు పొట్టపోషించుకునే కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారింది. స్విగ్గీ, జొమాటో లాంటి సంస్థ ల్లో పనిచేసే డెలివరీ ఏజెంట్ల దినసరి ఉపాధికి తీవ్ర ముప్పు వాటిల్లింది.గ్యాస్ కొరతతో దాబాలు, క్యాటరింగ్ సేవలు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఫుడ్ ఆర్డర్లు ఏకంగా 50–60 శాతం మేర పడిపోయాయి. రోజుకు 30 ఆర్డర్లు డెలివరీ చేస్తూ ఉపాధి పొందే ఏజెంట్లకు, ఇప్పుడు కనీసం 5 నుంచి 10 ఆర్డర్లు కూడా రావడం గగనంగా మారింది. అన్ని రంగాల జీవనోపాధులు గ్యాస్ సిలిండర్ల దెబ్బకు కుదేలవుతున్నాయి. హోటళ్లలో వంటలు తగ్గడంతో జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఆర్డర్లు తగ్గిపోయాయి. గతంలో రోజుకు 30 నుంచి 40 ఆర్డర్లు చేసేవారికి ఇప్పుడు 20 కూడా రావడం లేదని డెలివరీ సిబ్బంది చెబుతున్నారు. గంటల తరబడి యాప్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఆర్డర్లు రాకపోతే డెలివరీ తగ్గుతుంది. దాని ప్రభావం వారి జీతాలపై పడుతుంది.ఈ సంక్షోభం డెలివరీ కార్మికులతో పాటు క్లౌడ్ కిచెన్లలో పనిచేసే ఉద్యోగులు, వీధి వ్యాపారుల జీవనాధారాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. కొందరు ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటి ప్రత్యామ్నాయాలను ఆశ్రయిస్తున్నప్పటికీ పెరిగిన విద్యుత్ బిల్లులు భారంగా మారుతున్నాయి. కట్టెల పొయ్యిలు పెడదామన్నా.. ఇప్పుడు కట్టెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.. కరెంటు పొయ్యిలు వాడదామంటే పెరిగే కరెంటు బిల్లు తలుచుకుంటేనే గుండె గుభేలుమం ంటోందంటూ ఉద్యోగులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులను ఆదుకునేందుకు తక్షణమే జోక్యం




చేసుకోవాలని కోరుతూ యూనియన్ ప్రతినిధులు కేంద్ర కార్మిక శాఖకు లేఖ రాశారు. స్విగ్గీ, జొమాటో లాంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఉపాధి కోల్పోయిన డెలివరీ ఏజెంట్లకు తక్షణ పరిహారంగా రూ. 10,000 చెల్లించాలి. ఏజెంట్ల వర్క్ ఐడీలపై 3 నెలల పాటు మారటోరియం విధించాలి. 'సామాజిక భద్రతా కోడ్–2020'
కింద గిగ్ వర్కర్లందరికీ పూర్తిస్థాయి కవరేజీ కల్పించాలని అభ్యర్థించారు.

# పీక్కు తింటున్న పెద్దపులి.. అర్ధరాత్రి వేట

జగిత్యాల:జగిత్యాల జిల్లాలో గత 25 రోజులుగా సాగుతున్న 'పులి' వేటలో ఎట్టకేలకు ఒక కీలక మలుపు చోటుచేసుకుంది. అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాల్లో పశువుల మీద దాడి చేస్తున్న ఆ క్రూర మృగం.. చివరకు అటవీశాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు చిక్కింది. కొడిమ్యాల మండలం గంగారం తండా సమీపంలో పెద్దపులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డు కావడంతో, ఇప్పటివరకు కేవలం ప్రచారమే అనుకున్న స్థానికులు ఇప్పుడు భయంతో వణికిపోతున్నారు.
గంగారం తండాలో వరుసగా పశువులపై దాడులు చేస్తూ.. లేగదూడను, సుడి ఆవును చంపేసిన ఘటనలతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి కదలికలను కనిపెట్టేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పులి దాడి చేసిన ప్రదేశంలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చనిపోయిన ఆవు మృతదేహాన్ని అక్కడే వదిలేశారు. అధికారులు



ఊహించినట్లుగానే.. అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ఆకలితో ఉన్న పెద్దపులి అక్కడికి చేరుకుంది. నిశ్శబ్దంగా వచ్చి చనిపోయిన ఆవు మాంసాన్ని తింటున్న దృశ్యాలు కెమెరాలో స్పష్టంగా నిక్షిప్తమయ్యాయి.
ఇన్నాళ్లూ అడుగు జాడలను బట్టి పులి అని భావించిన అధికారులకు, ఇప్పుడు దృశ్యరూపంలో ఆధారాలు లభించడంతో అధికారికంగా ధృవీకరించారు. "పెద్దపులి సంచారం వాస్తవమే.. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి" అని అటవీశాఖ ఉన్నతాధికారులు మీడియా ముఖంగా హెచ్చరించారు. ముఖ్యంగా గంగారం తండా, దాని పరిసర గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావొద్దని, పొలాల వద్దకు వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని సూచించారు. గ్రామాల్లో డప్పు చాటింపు వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.పెద్దపులి సంచారం ఖరారు కావడంతో ఇప్పుడు దాన్ని సురక్షితంగా పట్టుకుని అడవిలోకి పంపడమే అధికారుల ముందున్న ప్రధాన సవాలు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. మరిన్ని చోట్ల కెమెరా ట్రాప్‌లను పెంచడంతో పాటు, అవసరమైతే బోన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పులి ఒకే చోట స్థిరంగా ఉండకుండా తన స్థానాన్ని సవాలుగా మారింది.


# సమ్మె నోటీసు వేళ బిగ్ డెసిషన్

హైదరాబాద్ :తెలంగాణ ఆర్టీసీ తాజాగా తీసుకున్న నిర్ణయం పైన చర్చ మొదలైంది. ఉద్యోగులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటే ప్రత్యేక ప్రోత్సాహకం కింద ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇప్పటివరకూ ఇస్తున్నారు. ఇప్పుడు దానిని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అధికా రులు. ఇకపై తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు కున్నప్పటికీ ప్రత్యేకంగా ఏవిధమైన బెనిఫిట్ ఉండదు. గతంలోనే ప్రభుత్వం ఇటువంటి ఇంక్రిమెంట్స్ నిలిపివేసింది. అయితే, ఆర్టీసీ కార్పొరేషన్ కావడంతో ఇక్కడ ఇప్పటివరకూ అది అమలులోకి రాలేదు. తాజాగా ప్రభుత్వ నిబంధనలకు సమానంగా కార్పొరేషన్ లోని నిబంధనలు కూడా ఉండాలనే విధానంలో భాగంగా టీజీఎస్ ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత స్టెరిలైజేషన్ చేయించుకుంటే ఉద్యోగులు లేదా వారి జీవిత భాగస్వాములకు పర్సనల్ సాలరీ రూపంలో ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చేవారు.అయితే, రాష్ట్ర ప్రభుత్వం 1998లోనే




ఈ పథకాన్ని నిలిపివేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకం నిలిపివేసినా.. ఇప్పటికీ విభజన తరువాత కూడా దీనిని టీజీఎస్ ఆర్టీసీ కొనసాగిస్తూ వస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంలో వైరు ధ్యాలను తొలగించడం లక్ష్యంగా ఈ తాజా నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. సవరించిన ఉత్త ర్వుల ప్రకారం, మార్చి 17, 2026న లేదా ఆ తర్వాత కుటుంబ నియంత్రణ ప్రక్రియలు చేయి ంచుకునే ఉదో ్యగులు ఇకపై ఈ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ కు అర్హులు కారు.కోసం ఇంక్రిమెంట్ స్పష్టం చేసారు.

## స్కూల్ డేస్ ప్రేమకథతో వస్తున్న 'యూత్'.. ఆకట్టుకుంటున్న తెలుగు




అసురన్, విడుదల-2 వంటి చిత్రాలతో తన నటనతో మెప్పించిన తమిళ యువ నటుడు కెన్ కరుణాస్ కథానాయకుడిగా పరిచయమవుతూ, స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యూత్'. తమిళంలో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం, ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మనల్ని స్కూల్ మరియు కాలేజ్ రోజులకు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తుంది. ఇంటర్మీడియట్ చదివే ప్రవీణ్ (కెన్ కరుణాస్) అనే కుర్రాడు, చదువు కంటే ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటాడు. ఐఏఎస్ కావాలనే తల్లి కోరికకు, తన మనసులోని ప్రేమ భావాలకు మధ్య జరిగే సంఘర్షణను కామెడీ మరియు ఎమోషన్ కలగలిపి చూపించారు. ఒక అమ్మాయిని ప్రేమిస్తే, ముగ్గురు అమ్మాయిలు ప్రవీణ్ వెంట పడటం అనే ఆసక్తికరమైన ట్విస్ట్‌తో ట్రైలర్ సాగింది. వీశీజఅవం
నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం ఈ సినిమాకు పెద్ద ఎసెట్ అని చెప్పవచ్చు. ఈ చిత్రాన్ని పార్వత ఎంటర్టైన్మెంట్స్ నిర్మించగా, తెలుగులో జు2జ టాకీస్ బ్యానర్‌పై హౌస్‌ఫుల్ వినీత్ మరియు సందీప్ విడుదల చేస్తున్నారు. కెన్ కరుణాస్ సరసన అనిష్మా అనిల్ కుమార్, ప్రియాన్ని యాదవ్, మీనాక్షి దినేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటులు సూరజ్ వెంజరామూడు, దేవదర్శిని తల్లిదండ్రుల పాత్రల్లో కనిపించనున్నారు. తమిళంలో ఈ చిత్రం మార్చి 19న విడుదలవుతుండగా, తెలుగు వెర్షన్ మార్చి 26న థియేటర్లలోకి రానుంది.

## ఈ సీన్ పై సస్పెన్స్ వీడింది క్లారిటీగా చెప్పిన శ్రీలీల





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. దీనిపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందీ మూవీ. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లు. మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాష్, గౌతమి కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ప్రీ-రిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసింది చిత్రం యూనిట్. దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాత్ నవీన్ యెర్నేని, హీరోయిన్లు రాశీఖన్నా, శ్రీలీల ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సినిమా ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా శ్రీలీల- మహేష్ ఆచంటకు సంబంధించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. తన వెనుక నిల్చున్న మహేష్ అచంట వైపు శ్రీలీల కోపంగా చూసినట్లు కనిపించడం అభిమానులను గందరగోళానికి గురిచేసింది. తొలుత శ్రీలీల తన వెనుక నిల్చున్న మహేష్ వైపు తిరగడం, సీరియస్ లుక్ ఇవ్వడం ఈ వీడియోలో స్పష్టంగా రికార్డయింది. మొదట మహేష్ చిరు నవ్వు నవ్వినా, శ్రీలీల సీరియస్ గా చూడటంతో మౌనంగా మారిపోవడం ఇందులో చూడొచ్చు. మహేష్ రియాక్షన్ చూశాక.. ఏదో తేడా జరిగిందని అభిమానులు భావించారు. దీనిపై తొలుత మహేష్ ఆచంట స్పందించాడు. ఈ గందరగోళానికి తెరదించాడు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ క్లిప్‌కు వివరణ ఇచ్చాడు. శ్రీలీల ఫోన్ తన దగ్గర ఉండిపోయిందని, ఆమె వెనక్కి తిరిగి చూసినప్పుడు ఫోన్ గురించి అడుగుతోందని అనుకున్నానని అన్నాడు. నిజానికి ఆమె వెనుక ఉన్న స్క్రీన్‌ను చూస్తోందని, అంతే తప్ప సీరియస్ గా తీసుకోవాల్సిన సంఘటన ఏదీ జరగలేదని, ఆమె ఎవరినీ అగౌరవపరచలేదని అన్నాడు. ఇప్పుడు ఇదే విషయాన్ని ప్రీరిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా శ్రీలీల కూడా క్లారిటీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ స్పీచ్ వింటోన్న సమయంలో వెనుక నుండి ఓ సౌండ్ వినిపించింది. వెనక్కి తిరి గాను. ఆ యన (మహేష్ ఆచంట) వద్ద నా ఫోన్ ఉంది. ఆ ఫోన్ కోసం తిరిగానని ఆయన, ఏదో వినిపించిందని నేను వెనక్కి తిరిగి చూ శాను. అంతే తప్ప అక్కడ ఏమీ జరగలేదు.. అని శ్రీలీల చెప్పారు.


## హీరోయిన్లకు ప్రాధాన్యం ఉన్న సినిమాలకు హీరోలు భయపడుతున్నారు: తాప్సీ పన్ను





బాలీవుడ్‌లో తనదైన మాటలతో పాటు బలమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినీ పరిశ్రమలో ఉన్న పురుషాధిక్యతపై ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ, కథానాయికలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటించేందుకు చాలా మంది హీరోలు వెనకడుగు వేస్తున్నారని వెల్లడించారు. ముఖ్యంగా తాను ఒక సినిమాలో డబుల్ రోల్ చేస్తున్న సమయంలో జరిగిన ఒక అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. ఆ సినిమా కోసం మేకర్స్ ముందుగా ఒక ప్రముఖ స్టార్ హీరోను సంప్రదించారని తాప్సీ చెప్పారు. అయితే కథలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని తెలుసుకున్న ఆ హీరో, అభద్రతా భావంతో ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించాడని ఆమె తెలిపారు. ఆ హీరోతో తాను గతంలో కలిసి పనిచేసినప్పటికీ, కేవలం పాత్ర నిడివితో పాటు ప్రాధాన్యం కారణంగా ఆయన వెనక్కి తగ్గడం తనకు ఆశ్చర్యం కలిగించిందని తాప్సీ పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చిన యువ హీరోలు కూడా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల్లో నటించేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుల ప్రశంసలు హీరోయిన్ పాత్రకే ఎక్కువగా దక్కుతాయనే భావన వారిలో ఉండటంతో ఇలాంటి సినిమాలను చాలా మంది హీరోలు దూరంగా ఉంచుతున్నారని ఆమె అన్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, బలమైన కథలతో కూడిన సినిమాల్లో నటిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన తాప్సీ పన్ను చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీస్తున్నాయి. చిత్ర పరిశ్రమలో సమానత్వం, మహిళా పాత్రలకు ప్రాధాన్యం వంటి అంశాలపై ఆమె మాట్లాడటంపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఉస్తాద్ కోసం పవన్ రెమ్యునరేషన్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. దీనిపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందీ మూవీ. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లు. మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాష్, గౌతమి కీలక పాత్రల్లో నటించారు.
సినిమా టిక్కెట్ ధరల పెంపుపై కొద్ది రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అభిమానులకు శుభవార్త అందింది. నైజాం ప్రాంతంలో టికెట్ రేట్లు పెంచకూడదని మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్ణయించింది. ఎప్పట్లాగే సాధారణ టిక్కెట్ ధరలకే ప్రేక్షకుల ముందుకు తీసుకుని రాబోతోంది. మామూలు టికెట్ రేట్లకే ఉస్తాద్ భగత్ సింగ్ విడుదల కానుంది. ఈ నిర్ణయం తెలంగాణలో పవన్ కళ్యాణ్ అభిమానులను ఆనందంలో నింపింది. కాగా- ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ప్రీ-రిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసింది చిత్రం యూనిట్. దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాత్ నవీన్ యెర్నేని, హీరోయిన్లు రాశీఖన్నా, శ్రీలీల ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సినిమా ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కమర్షియల్ ప్లస్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ గా వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు కాకుండా ఓ ఫుల్ లెంగ్త్ బిగ్ స్టార్ ఫుల్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమా వచ్చి చాలా రోజులైందని, ఆ లోటును ఉస్తాద్ భర్తీ చేస్తుందని హరీష్ శంకర్ చెప్పారు. సినిమా నిడివి రెండున్నర గంటలలోపే ఉంటుందని, ప్రతి ఫ్రేమ్ కూడా విజిల్స్ వేయించేలా ఉంటుందని అన్నారు. థియేటర్లకు రిపీట్ ఆడియన్స్ వచ్చేలా చిత్రాన్ని రూపొందించామని చెప్పారు. లాస్ట్ మినిట్‌లో థమన్ హీరోలా ఎంటర్ అయ్యాడని, ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని హరీష్ శంకర్ అన్నారు. ఒక పెద్ద కమర్షియల్ సినిమాకు 12 రోజుల్లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేయడం మామూలు విషయం కాదని, కష్ట సమయంలో థమన్ తోడుగా నిలిచాడని అన్నారు. మా బావ (థమన్) ను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. అనంతరం నవీన్ యెర్నేని మాట్లాడారు. సినిమా చేద్దామనుకున్నప్పుడు పవన్ కళ్యాణ్ నామమాత్రంగా అడ్వాన్స్ తీసుకున్నారని, అప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ గా తీసుకోలేదని అన్నారు. సినిమా డిలే కావడం వల్ల నిర్మాత కంఫర్టబుల్ గా ఉండాలనే ఉద్దేశంతో తమను ప్రోత్సహించారని చెప్పారు. మూడు నెలల్లో సినిమా కంప్లీట్ చేస్తానని షూటింగ్ మొదటి రోజే చెప్పారని, దానికి అనుగుణంగా కష్టపడ్డారని అనినారు. రాజకీయాల్లో కొనసాగుతున్నప్పటికీ పవన్ ప్రతి రోజూ షూటింగ్ కు వచ్చేవాడని, 12 నుండి 15 గంటల పాటు కష్టపడ్డాడని అన్నారు. సినిమా కోసం తనను తాను ట్రాన్స్ ఫామ్ అయ్యారని, ప్రేక్షకులు పవన్ కల్యాణ్ ను ఎలా చూడాలని కోరుకుంటారో అలాంటి లుక్ తో కనిపించారని, ఈ మధ్యకాలంలో ది బెస్ట్ అనిపించేలా పేర్కొన్నారు.

## 'ధురంధర్ 2' తెలుగు ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ప్రీమియర్ షోలు క్యాన్సిల్




గతేడాది వచ్చిన 'ధురంధర్' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టించిందో చెప్పాల్సిన పనిలేదు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రం.. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన మూవీగా రికార్డులకెక్కింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా తెరకెక్కిన పార్ట్ 'ధురంధర్: ది రివేంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడానికి సిద్ధమైంది. అయితే 'ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఫ్యాన్స్ కి ఓ బ్యాడ్ న్యూస్.
'ధురంధర్' సినిమాని హిందీలో మాత్రమే రిలీజ్ చేయగా.. 'ధురంధర్ 2' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటు తెలుగు, తమిళం. కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కి మేకర్స్ ఏర్పాట్లు చేశారు. ఒకరోజు ముందుగానే ఇవాళ (మార్చి 18) పెయిడ్ ప్రివ్యూలు ప్లాన్ చేశారు. తెలుగులో ముందుగానే చూడాలని ప్రీమియర్ షోలకి ఎగబడి టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు వారికి నిరాశ ఎదురైంది. తెలుగు ప్రీమియర్లు క్యాన్సిల్ అయినట్లు తెలుస్తోంది. బుధవారం 'ధురంధర్ 2: ది రివెంజ్' ప్రీమియర్స్‌ను పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న ప్రేక్షకులకు అమౌంట్ రిఫండ్ చేస్తున్నారు. ఈ మేరకు మెసేజులు వస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. టెక్నికల్ ఇష్యూతో కంటెంట్ డెలివరీలో ఆలస్యం కారణంగా తెలుగు, తమిళ వెర్షన్ల ప్రీమియర్స్ క్యాన్సల్ అయినట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ షోలు మాత్రం ప్రదర్శిస్తారని తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు తెలుగులోనూ ఈ సినిమా రెగ్యులర్ షోలు ప్రదర్శించనున్నట్లు సమాచారం. 'ధురంధర్ 2' సినిమా సుమారు 3 గంటల 49 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వస్తోంది. మొదటి భాగం ఎక్కడ ఎండ్ అయిందో, అక్కడి నుంచే పార్ట్-2 స్టోరీ ప్రారంభం కానుంది. రణవీర్ సింగ్ తో పాటుగా సారా అర్జున్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, రాకేష్ బేడి పాత్రలు రెండో భాగంలో ప్రధానంగా కనిపించనున్నాయి. జియో స్టూడియోస్ సమర్పణలో దీ62 స్టూడియోస్ బ్యానర్ పై జ్యోతి దేశ్‌పాండే, ఆదిత్య ధర్, నిర్మించారు.

## 'సర్కే చునరి' పాటపై కేంద్రం నిషేధం.. స్వేచ్ఛకు నైతికత హద్దులు ఉండాలన్న అశ్విన్ వైష్ణవ్



బాలీవుడ్ సినీ నటులు నోరా ఫతేహి, సంజయ్ దత్ నటించిన 'సర్కే చునరి' పాటపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అసభ్యకరంగా ఉన్నాయన్న విమర్శల నేపథ్యంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ఆనంద్ భదౌరియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం భావప్రకటనా స్వేచ్ఛ అనేది సంపూర్ణమైనది కాదని, అది సమాజం, సంస్కృతి, నైతికతకు లోబడి ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా డిజిటల్ మాధ్యమాల్లో సమాచారం వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో మహిళలు, పిల్లలు మరియు వెనుకబడిన వర్గాల రక్షణ కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 'కేడీ: ది డెవిల్' చిత్రంలోని ఈ పాట చేశారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567